
# నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు మిషనెరీలను పంపించుట

పిల్లలకు బోధించేవారు S2a చదివి అధ్యయనం చేసుకోవాలి.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, నీవు ఇచ్చిన గొప్ప ఆజ్ఞకు లోబడి క్రీస్తు నందలి రక్షణానుభవం లేని ప్రజల వద్దకు సువార్తికులను పంపడానికి సహాయం చేయి."

**1. నిర్లక్ష్యం చేయబడిన ప్రజల మధ్య క్రీస్తు కొరకు ఒక ఉద్యమం ప్రారంభించడానికి, మరియు అనేక మందలు అక్కడ అభివృద్ధి చెందేలా చేయడానికి సిద్ధపడండి.**

గమనిక: యెరూషలేం, యొప్పే, అంతియొకయ, రోమా, ఎఫెసు కొలస్సి మరియు క్రొత్త నిబంధనలోని ఇతర సంఘాలవారు శిష్యులను తయారు చేయడానికి సువార్తికులను ఇతరుల వద్దకు పంపారు. అపొ.కా. 1:8 లో చూడండి. తన కొరకు సాక్షులుగా ఏ నాలుగు ప్రదేశాలకు వెళ్ళమని యేసు తన శిష్యులకు చెప్పాడు? (జవాబు: (i) **యెరూషలేం** (మీ సంస్కృతి సంప్రదాయాలకు చెందిన వారు మీ భాష మాట్లాడే వారు) (ii) **యూదయ** (మీ సంస్కృతికి చెందిన వారు మీ సమీపంలో నివసించే వారే అయినా నిర్లక్ష్యం చేయబడిన వారు) (iii) **సమరయ** (మీ సమీపంలో నివసించే ఇతర సంస్కృతులకు చెందినవారు) (iv) **భూదిగంతములు** (విభిన్న సంస్కృతీ సంప్రదాయాలు కలిగి సుదూర ప్రాంతాలలో నివసించేవారు)



పౌలు, మరియు బర్నబాలను పంపడానికి అంతియొకయ వారు ఏం చేశారో **అపొ.కా. 13:1-3**లో చూడండి.

**అపొ.కా. 13 మరియు 14 అధ్యాయాలు** చదివి క్రొత్త సంఘాలు స్థాపించడానికి పౌలు బర్నబాలు చేసిన పనులన్నీ వ్రాసి పెట్టుకొండి.

పౌలు, బర్నబాలు తమను పంపించిన సంఘానికి తిరిగి వచ్చిన తర్వాత ఏంచేశారో **అపొ.కా. 14:26-28**లో చూడండి.

మనం సువార్తనందించేటప్పుడు ప్రకటించవల్సిన విషయాలేమిటో **లూకా 24:46-48**లో చూడండి. మీరు సువార్తికులుగా ఎవరినైతే పంపిస్తున్నారో వారికి కొన్ని ప్రత్యేకమైన సామర్థ్యాలుండాలి. వాటిలో క్రింద ఇవ్వబడిన నాలుగు అంశాలు ముఖ్యమైనవి.

## మిషనెరీలు నేర్చుకోవల్సిన నాలుగు నైపుణ్యతలు

**మొదటి నిపుణత :** ఇతర సంస్కృతులకు అనుగుణంగా మెలుగుట

- నూతన విశ్వాసులు మీ సంఘం అనుసరించే పద్ధతిలోనే ఆరాధించాలనీ అదే విధంగా సువార్త ప్రకటించాలనీ బలవంత పెట్టకూడదు.
- సంస్కృతులలోని భిన్నత్వాన్ని గౌరవించండి. క్రీస్తు యొక్క ఆజ్ఞలకు లోబడాలనీ ఆయన శిష్యుల ఉపదేశాలను పాటించాలని చెప్పడం మినహా వారి నుండి ఏదీ కచ్చితంగా ఆశించకూడదు.
- అవసరమైతే ఇతర భాషలు నేర్చుకోవాలి.

- నూతన విశ్వాసులు అనుకరించి ఇతరులకు అందించగలిగే పద్ధతులనే అనుసరించాలి.
- క్రొత్త సంఘాలలో నూతన విశ్వాసులకు అందుబాటులో ఉన్న పరికరాలనే ఉపయోగించాలి.
- స్థానిక ప్రజలతో బాంధవ్యం పెంచుకోవాలి. వారిని ప్రేమించి స్నేహం చెయ్యాలి.

**రెండవ నిపుణత:** దేవుని సువార్త ఒక కుటుంబం నుండి మరొక కుటుంబానికి ఒక మిత్రుని నుండి మరొక మిత్రునికి ప్రవహించే విధంగా సువార్తను ప్రకటించాలి. యేసు మరణ పునరుత్థానములను గూర్చిన విషయాలను కథలుగా ఎలా బోధించాలంటే నూతన విశ్వాసులు కూడ వాటిని తమ మిత్రులకు చెప్పగలగాలి. నూతన విశ్వాసులు సమకూర్చుకోలేని మరియు ఉపయోగించుకోలేని పద్ధతులను మరియు పరికరాలను వాడకండి (ఎప్పుడో ప్రత్యేక సందర్భాలలో తప్ప)

**మూడవ నిపుణత:** యేసు ఆజ్ఞలకు లోబడమని బోధించడం ద్వారా నూతన విశ్వాసులను శిష్యులనుగా చేయాలి. పశ్చాత్తాపపడి, విశ్వసించి, బాప్తీస్మంపొంది, ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించడం దేవున్ని మరియు తోటివారిని ప్రేమించి, ప్రార్థించి, ఇచ్చి, నూతన విశ్వాసులను తయారు చేయాలనేవే ఆయన ఇచ్చిన ప్రధానమైన ఆజ్ఞలు.

**నాల్గవ నిపుణత:** నూతన సంఘాలు వృద్ధిపర్చుకోవాల్సిన విషయాలు ఏవని క్రొత్త నిబంధన తెలుపుతుంది?

- ఇతరులకు యేసును గూర్చి చెప్పి పశ్చాత్తాపపడిన వారికి బాప్తీస్మమివ్వాలి–లూకా 24:46–48; అ॥కా 2:38
- యేసు ఆజ్ఞలకు లోబడాలని క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వారికి చెప్పాలి. మత్తయి 28:18–20
- ఒకే శరీరముగా యేసును ఆరాధించి ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించాలి. మత్తయి 26:16–28
- ప్రార్థన, విజ్ఞాపనలు చేయాలి మరియు ఆత్మీయ పోరాటం పోరాడాలి; కుటుంబాలు కలిసి ప్రార్థించాలి. ఎఫెసి. 6:10–18
- ప్రేమగల సహవాసం పెంపొందించుకొని, అవసరతలో ఉన్నవారికి తగిన సేవ చేయాలి. యోహాను 13:34
- ఇవ్వాలి మరియు చక్కని క్రైస్తవ గృహ నిర్వాహకత్వాన్ని అభ్యాసం చేయాలి. లూకా 6:38
- ఒకరికొకరు మరియు సమాజానికి సేవ చేయాలని విశ్వాసులకు బోధించాలి. ఎఫెసి 4:11
- కుటుంబ జీవితాన్ని బలపర్చుకొని, సమస్యలలో సహాయపడి గాయపడిన వారిని సరిదిద్దాలి. 2తిమోతి 3:16–17
- విభిన్నమైన ఆత్మీయవరాల ద్వారా విశ్వాసులు ఒకరికొకరు సేవచేసుకొనేలా ప్రోత్సహించండి 1 కొరింథి 12
- మీ చుట్టుపక్కల మరియు నిర్లక్ష్యం చేయబడిన ప్రజల మధ్య సంఘాలు స్థాపించండి. అ॥కా 1:8
- వారు క్రొత్త నాయకులకు తర్ఫీదు నిచ్చేటప్పుడు అనుకరించ గలిగే విధంగా నూతన నాయకులకు శిక్షణనివ్వండి. 2 తిమోతి 2:2

**2. నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు సువార్తికులను పంపడానికి మీ జతపనివారితో కలిసి ప్రణాళిక రూపొందించుకొండి.**

క్రింద ఇవ్వబడిన ప్రాముఖ్యమైన విషయాలు పూర్తిచేయడానికి కొన్ని వారాల సమయం పట్టవచ్చు.

- ఏ ప్రజలకు అభివృద్ధిచెందే లక్షణం గల సంఘాల అవసరత ఉందో ఎవరి దగ్గరికి, మీరు సువార్తికులను పంపించాలో తెలుసుకొండి.
- మీ సంఘం ఎవరికైతే సువార్త నందించడానికి ఇష్టపడుతుందో నిర్లక్ష్యం చేయబడిన ఆ ప్రజల కొరకు ప్రార్థించండి.
- నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు సువార్తను తీసుకొని వెళ్ళడానికి ఇష్టపడే విశ్వాసుల వద్దకు వెళ్ళి వారిని సిద్ధపర్చడం మొదలు పెట్టండి. వారికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి వెంటనే సాధన మొదలు పెట్టమని ప్రోత్సహించండి.

- నిర్లక్ష్యంగా వదిలివేయబడిన ప్రజలకు సువార్తికులను పంపించాలని ఇష్టపడే విశ్వాసుల వద్దకు, వెళ్ళి సువార్తికులను సిద్ధపర్చి పంపించడానికి మీకు సహాయపడమని అడగండి.
- సువార్తికుల పోషణ భారం గూర్చి నిర్ణయించండి. వారికి మీ సంఘం సహాయాన్నందిస్తుందా? లేక ఇతర సంఘాలవారు సహాయపడాలని కోరుకొంటున్నారా? లేక క్రొత్త నిబంధనలోని అకుల ప్రిస్కిల్ల మరియు పౌలుల వలె వారు తమ జీవనాధారం తామే సంపాదించుకొంటారా? తదనుగుణంగా ఏర్పాట్లు చేయండి.
- వారానికి ఒకసారి మీ సంఘం పంపించిన మిషనెరీల కొరకు మరియు వారు సువార్తనందిస్తున్న ప్రజలకొరకు ప్రార్థించండి.
- మిషనెరీల పనిలో అభివృద్ధి మరియు సమస్యలను గూర్చి క్రమంగా సంఘానికి నివేదికలందేలా చూడండి.
- నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు మిషనెరీలను పంపించేలా తమ సంఘాలకు ప్రేరణ కలిగించడానికి ఇతర సంఘాల కాపరులకు సహాయపడండి.
- మీ ప్రాంతంలోని ఇతర సంఘాలు సువార్తికులను పంపడానికి సహకరించండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని సిద్ధపర్చుకొండి.**

అంతియొకయ విశ్వాసులు పౌలు, బర్నబాలను ఏవిధంగా పంపించారో వారు శిష్యులనే విధంగా తయారుచేశారో **వివరించండి.**

మిషనెరీలను సిద్ధపర్చి పంపడానికి మీ సంఘం తయారు చేసుకొన్న ప్రణాళికను **వివరించండి.**

సువార్తికులుగా పంపబడేవారికి ఎటువంటి సామర్థ్యాలుండాలో **పునఃసమీక్షించండి.**

ఇతర ప్రాంతాలలో మిషనెరీలుగా పనిచేసిన వారు తమ సేవను గూర్చి **వివరించాలి.**

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న అంశాలను **ప్రదర్శించాలి.**

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి ముందు యిర్మీయా 31:31–34 చదవండి. యేసు రక్తం ఆధారంగా ఏర్పడే క్రొత్త నిబంధనను గూర్చి ప్రవక్త ముందుగానే ప్రవచించాడనీ, రొట్టె విరిచినప్పుడు మనం దానినే ఆచరిస్తామనీ వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ఒక జట్టుగా, మిషనెరీలను లేదా సువార్తికులను పంపించడానికి అవసరమైన ప్రణాళికను చర్చించి ప్రార్థించండి.

అందరు కలిసి మత్తయి 28:19–20 **కంఠస్థం చేయండి.**

**నిర్లక్ష్యం చేయబడిన ప్రజలు**

మీకు అత్యంత సమీపంలోనూ, అతి దూరంలోనూ యేసును గూర్చిన సువార్తను అందించడానికి తగినన్ని సంఘాలు మరియు తగినంత మంది విశ్వాసులు లేని ఎన్నో తెగలవారు, ఎన్నో కులమతాలవారు, ఎన్నో పట్టణాల వారు ఉన్నారు. వారిలో ఉన్న అతికొద్ది మంది విశ్వాసులు సువార్తికులను పంపించమని అందరికి సువార్తనందించి క్రొత్త సంఘాలను స్థాపించడానికి సహాయపడమనీ ప్రార్థిస్తున్నారు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net